# జేఎన్‌టీయూలో ఘనంగా తీజ్ పండుగ



వేడుకలో మాజీ ఐజీ కిషన్ తదితరులు

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్‌లో తీజ్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేరళ మాజీ ఐజీ కిషన్ హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో రెక్టార్ దామోదరం, ప్రిన్సిపాల్ జీవి నరసింహారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఫార్మసీ, ఫార్మ్‌డీ అడ్మిషన్ షెడ్యూల్ రిలీజ్

- వచ్చే నెల 3, 4 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని బీఫార్మసీ, ఫార్మ్‌డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ షెడ్యూల్ రిలీజైంది. ఇప్పటికే సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసుకున్న అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 3, 4 తేదీల్లో ఆన్‌లైన్‌లో ఆప్షన్లు నమోదు చేసుకోవాలని టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన సూచించారు. వచ్చేనెల 4న ఆప్షన్లను ఫ్రీజ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఇప్పటికే ఈఏపీసెట్ 2026 ఎంపీసీ స్ట్రీమ్ కౌన్సెలింగ్‌లో ఇంజినీరింగ్ బ్రాంచ్‌లలో చేరిన విద్యార్థులు.. బీఫార్మసీ, ఫార్మ్‌డీ ఆప్షన్లు పెట్టుకోవడానికి అనర్హులని తెలిపారు. ఈ కోర్సుల్లో అడ్మిషన్ల ప్రక్రియ కేవలం ఒకే విడతలో ఉంటుందని, విద్యార్థులు జాగ్రత్తగా ఆప్షన్లు పెట్టుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 6న సీట్ల కేటాయింపు, సీటు పొందిన అభ్యర్థులు సెప్టెంబర్ 7న ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు.

# జేఎన్‌టీయూలో ఉత్సాహంగా తీజ్ ఉత్సవాలు



వేడుకల్లో కేరళ ఐజీ లక్ష్మణ్ గుగులోత్, అధ్యాపకులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో బంజారా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు, హోమం చేశారు. కేరళ ఐజీ లక్ష్మణ్ గుగులోత్ పాల్గొని పూజలు చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. కార్యక్రమంలో రెక్టార్ డాక్టర్ ఎ.దామోదరం, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి, అధ్యాపకులు ఎమ్.టి.నాయక్, సైదానాయక్, ఉత్సవ కమిటీ సభ్యులు నరేందర్‌నాయక్, భానుప్రకాష్‌నాయక్, రాజ్‌కుమార్, ఆకాష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.